సంపుటి: 11
సంచిక : 3
జూన్ : 2011

# రచన ఇంటింటిపత్రిక

223

పేజీలు : 100
వెల :
₹ 25/-

ముఖచిత్రం : **విశ్వకవి రవీంద్రునికి రోరిచ్ ప్రశంస!**

చిరునామా : 1-9-286/2/P; "యద్దనపూడివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ): 040 - 2707 1500 :: (ఇ): 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

**సంపాదకీయం..... 5**

ప్రత్యేకరచన :
డా. కడియాల రామమోహనరాయ్ **6**

## కథలు

అనగనగా ఒక మంచి కథ ::
ఇంటర్వ్యూ ప్రీవ్యూ
- వేటూరి సుందరరామమూర్తి 6

పెద్దకథ :: నిష్కామ కర్మ
- జంధ్యాల మాలతి 23

కథాపీఠంకథ :: సంపెంగతావి
- చింతలచెరువు సువర్చల 38

ఐక్యం
- చుండూరు సీత 50

చాటింపు
- జి.వి.కృష్ణయ్య 58

ఉగ్రవాది నమోనమః
- వసుంధర 71

మా డాడీ రాక్షసుడు
- సర్వజిత్ 87

మరల గూటికి
- వేకుమళ్ల వెంకటేశ్వరరావు 91

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

## సీరియల్ రచనలు

కుజుడి కోసం
- డాక్టర్ చిత్తర్వు మధు 12

అనగనగా ఒక ఈగ ఇల్లలుకుతూ.......
- వాసిరెడ్డి నారాయణరావు 64

పిల్లకోతి కిచకిచలు
- వై. శేషతల్పశాయి 84

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 93

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 96

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ - 223
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం - వసుంధర 77

అమృతవర్షిణి - డా.కె.వి.రమణ 63

### వచ్చే సంచికలో .....

**పెద్దకథ :: అప్పికట్లవారి వీధి : 'బాలి'**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.



**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా

**మార్కెటింగ్**
**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702
*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***



## చిల్లర శ్రీమహాలక్ష్మి!

అయాచితంగా డబ్బులు లభ్యమైనప్పుడు కళ్లకద్దుకొని వాడుకగా అనుకునే మాటలివి. ఇప్పుడు 'చిల్లర' అనే మాట వందలు, వేలు, లక్షలు, కోట్లుగా రూపాంతరం చెందింది. పూర్వం ఐదేళ్లకోసారి ఓటర్లకు అయాచితంగా చిన్న మొత్తాలు లభ్యమయ్యేవి ఎన్నికలప్పుడు. ఈ రోజుల్లో ప్రతీ ఏడాదీ ఓటర్లకు ఎక్కడో ఒకచోట అయాచిత ధనలాభం కలుగుతోంది - స్వప్రయోజనాల దృష్ట్యా నాయకులు చేస్తున్న శరపరంపర రాజీనామాల కారణంగా. ప్రజలు కడుతున్న కొన్ని లక్షల కోట్ల పన్నులు ప్రజోపయోగ పనులకు కాకుండా నాయకుల స్వప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యం అనే ముసుగు మాటున వెచ్చించబడుతోంది. ఇంతటి అరాచకం మరే దేశంలోనైనా జరుగుతుందా న్నది ప్రశ్నార్ధకమే! ఈ ధనలాభం ఒకోచోట ఒకోరకంగా ఉండటంతో ఓటర్లలో తీవ్ర అసంతృప్తి పెరుగుతూ వస్తోంది. కారణం - కొన్నిచోట్ల వందలు మాత్రమే చేతిలో పడుతుంటే మరికొన్నిచోట్ల వేలు కురుస్తున్నాయిట. 'అందరం వేసేది ఓటే కదా ఎందుకీ పక్షపాతం' అన్నది వీరి ఆక్రోశం. వీళ్లిలా ఉంటే రకరకాల స్థాయిల్లో ఉన్న ఛోటా బడా నాయకులను లక్షలు, కోట్లు వెచ్చించి కొనుగోళ్లు చేయడంలో కూడా ఇదేరకమైన అసంతృప్తి పెల్లుబుకుతోందిట. ఇవన్నీ తెలియజెప్పే నిజం ఆ పంపకాలు చేసే వారందరి దగ్గరా లెక్కకురాని డబ్బు లెక్కలేనంతగా మురిగిపోతోందన్నది. ఇది ప్రతి ఒక్కరికీ తెలిసిన నిజమే అయినా ఎవరూ ఏమీ చెయ్యలేరు - చెయ్యరు. కారణం - అందరూ తేలు కుట్టిన దొంగలే కావటం!

ఇలా కాకుండా - ప్రస్తుతం ప్రతీవారికీ ఎన్నికల ఖర్చు ఇంత అని ఉన్న పరిమితిని కొన్ని పదుల, వందల, వేల కోట్లుగా పెంచి, ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్క ఓటరుకూ సమానంగా డబ్బు పంచాలన్న నిబంధన విధిస్తే ఓటు హక్కు ఉన్నవారికీ లాభం - పంచేవారికీ లాభం. ఆమీదట ఓటరు తన ఇష్టానుసారం ఓటు వేస్తాడు - అది అతని హక్కు! ఆవిధంగానైనా లెక్కకురాని కొన్ని లక్షల కోట్లు లెక్కకు వస్తాయిగదా! తద్వారా ఒక శాతమైనా నల్లధనం తెల్లధనంగా మారుతుందిగదా!

అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ పేరుతో డబ్బులు తీసుకుని క్రమబద్ధీకరిస్తున్న పాలకులు చేస్తున్నది న్యాయమైనప్పుడు డబ్బులు తీసుకుని తమకిష్టమైనట్లు ఓటు హక్కు వినియోగించుకోవడం ఓటరు తప్పు కాదుగదా!


ఇటీవల ఓటర్లకు వందలూ వేలూ పంచారనీ, లక్షలతో కోట్లతో నాయకుల్ని కొన్నారనీ, ఎన్నికల వ్యయం అనధికారికంగా వందల కోట్లు దాటిందనీ, లక్షల కోట్ల నల్లధనం దేశ ఎల్లలు దాటిందనీ వార్తాకథనాలు చదివినప్పుడూ, విన్నప్పుడూ కలిగిన గజిబిజి ఆలోచనలివి - అంతే! నిజంగా ఏదో మార్పు వస్తుందన్న ఆశ దురాశే!

శాయి

**223**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

## శ్రీ వేటూరి సుందరరామమూర్తి ప్రధమ వర్ధంతి సందర్భంగా....




బెజవాడ – గుంటూరు రోడ్డుమీద తుపాకి గుండులా దూసుకుపోతోంది మోటార్ బైక్. పరిసరం ప్రశాంతంగా ఉంది. చల్లగాలి సుఖంలా ఉంది. రాత్రి తొమ్మిదింటికి బెజవాడలో షాపింగ్ పూర్తి చేసుకుని రాజారావు శరవేగంతో గుంటూరు వస్తున్నాడు. మర్నాడు ఉదయం పోలీసు ఉద్యోగానికి అతనికి ఇంటర్వ్యూ.

రాజారావు షికారీలో ఆరితేరాడు. గుండెబలం, కండబలం గలవాడు. వాడి చూపు, వేడి రక్తంగల ఘటం. ముక్త్యాల ప్రాంతం నట్టడవుల్లో గండు పులుల్ని మట్టుపెట్టి మటుమాయం చేసిన దిట్ట.

అలా శరంలా దూసుకుపోతున్న రాజారావుకు గభిక్కిన ఏదో గగ్గోలు వినిపించింది. చుట్టుపట్ల కలయచూశాడు. బైక్ పరిగెడుతూనే ఉంది.

మార్గం నిర్మానుష్యంగా ఉంది. ఏమీ కనుపించలేదు.

ఈదురు గాలులు చెవిలో విసిరి కొడుతున్నాయి. ఆ ఒంటరి తనం అతన్ని భయపెట్టబోయి తెల్లబోయిందా అన్నట్టు మసక వెన్నెల అంతటా ఆకట్టుకుంది. రోడ్డుమీద తన ముందు అర ఫర్లాంగు దూరంలో ఒక కారు అమిత వేగంగా పోతోంది.

ఈసారి మళ్ళీ అలికిడి వినిపించింది. భయంకరమైన అరుపేదో వికారంగా వినిపించింది. అది తన ముందున్న కారు లోంచే వస్తున్నట్లు అనిపించింది. పసిగట్టిన రాజారావు లాగు జేబులో తుపాకి తడివి చూసుకున్నాడు. ఆ గగ్గోలు ఏదో స్త్రీ కంఠం. స్త్రీ ఆర్తనాదం. రాజారావుకు ఉద్వేగం ఎక్కువైంది. దాంతో వేగం హెచ్చించాడు.

క్షణం వితర్కించి 'అవును, బహుశా ఆ కారులో ఎవరో దుండగులు స్త్రీని అపహరించి బలాత్కారం చేస్తున్నారు' అనుకున్నాడు రావు.

అరపు మళ్ళీ వికృతంగా వినిపించింది. రెచ్చిపోయి వేగం హెచ్చించేశాడు రావు. ముందు కారు మరింత వేగంగా దూసుకుపోతోంది. కారును దాటి పోవాలని సైడ్ కోసం హారన్ చేశాడు. అట్నించి వచ్చి రోడ్డు కడ్డంగా ఖణాయిస్తే దక్కిస్తూ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**సంక్రాంతి పెద్ద కథల పోటీలో రు.2500/- బహుమతి పొందిన కథ!**

# నిష్కామ కర్మ

"అసలీయన పద్ధతే ఇంత. రాత్రల్లా కంటిమీద కునుకు లేదు. ఏ.సి. పెడితే చలి...చలి...అని ఊగిపోవటానికే అయితే ఏ.సి. ఎందుకు కొనుక్కుని పెట్టించుకోవడం? మరీ సుకుమారం. కాళ్ల దగ్గిర రగ్గు ఉందిగా కప్పుకు పడుకోలేరేమిటి? దున్నపోతు వ్యవహారం. ఏ.సి. ఆపడం, ఫ్యాను ఆపీడం నిద్రలేదు రాత్రంతా" – శాపనార్థాలతో బాటు గిన్నెలూ, చెంబులూ బాల్కనీలో పడుతున్నాయి.

చెంబుతో పాలు తెచ్చి అయ్యగారి చేతిలోపెట్టి చోద్యం చూస్తున్నాడు శీను.

పాలు గిన్నెలో పోసి తిరిగి చెంబు వాడి చేతి కిచ్చేదు విశ్వేశ్వర్రావు.

"ఏటండీ అయ్యగోరూ, ఎవరండీ ఆ మాటలు? గిన్నెలూ, ముంతలూ కూడా ఇసిరేస్తన్నారు, అమ్మగారే?" – ఆశ్చర్యంతో వాడి కళ్లు పెద్దవయ్యాయి.

పెద్దోరు, మర్యాదస్తులు, చదువుకున్నోరు ఆరింట్లో ఆడాళ్లు కూడా ఇలాగే ఉంటారా? వాడికి కుతూహలం ఆగలేదు.

"ఏటి బాబూ, ఎందుకలా అమ్మగారు అగ్గయిపోతన్నారు?" అని ప్రశ్న ఒకటి సంధించి తనే వంటింటి వైపు చెయ్యి చూపించి బుర్రపై చెయ్యి నొక్కుకు, "ఇదంతా బి.పి.యే నేటండి?" అని అయ్యగార్ని మళ్లీ కొశ్నించేదు.

"అవున్రా బాబూ అవును. అమ్మగారికి బి.పి. ఎక్కువయితే అలాగే మాటలొస్తుంటాయి. కట్టుకున్నాక నాకు తప్పుతుందా మరి? నువ్వెళ్ళరా, నీ చెంబు తీసుకున్నావు గద. ఇక నేను పాలు కాచి కాఫీ చేసి ఆవిడకింత వేడి కాఫీ పట్టిస్తే కొంచెం చల్లబడుతుందమ్మగారు" అంటూ వాణ్ని బలవంతాన బయటికి తోసి తలుపు వేసుకున్నాడు విశ్వేశ్వర్రావు.

'ఇసిత్రంగా ఉంది. ఈయన కాపీ కాసి అమ్మగారి కిస్తాడా?' చెంబు తిరగేసి దానిమీద దరువు లేస్తూ ఏదో కూనిరాగం తీస్తూ వెళ్లిపోయాడు శీను.

మర్నాడు శీను పాలచెంబు విశ్వేశ్వర్రావు కిస్తూ "మా తోటలో పండినయ్యని మా బాబట్టు కొచ్చేదండి. ముఫ్ఫొంకాయలు, లేత నవుజాలు, గుత్తొంకాయ కూర సెయ్యండి. నాక్కూడా కూంత ఎట్టండి. పదకొండింటికి నేను అన్నిల్ల కాడా పాలూ, అయ్యా ఇచ్చీసుకు గేదెల్ని మేపడానికి పంపించేసి మళ్లీ ఇక్కడికొత్తానండి. అప్పటికీ మీ ఒంటయిపోద్ది కదండి అయ్యగారూ?" అని ఉపన్యాసం ఇచ్చాడు.

"నా వంట అవడమేమిట్రా?"

"అదేనండి. అమ్మగారు కూడా ఉద్యోగం సేస్తంటే మీకు ఒంట సేయటం అలవోటయి పోనాదని నాకు అరదమయింది లెండి" – ముసిముసి నవ్వుతున్నాడు.

"మంచి లెక్కలే వేసేవురా!" అని వాడి నెత్తిమీద ఓ మొట్టు మొట్టి "అదేం కాదురా, వంటలూ, టిఫిన్లూ అన్నీ అమ్మగారే చేస్తార్రా. నా ముఖం నాకేమిటి వచ్చును. అన్నం కూడా సరిగ్గా వండలేను. నేను కాఫీ బాగా పెడతానని పొద్దుట కాఫీ నేను చేస్తాను. మధ్యాహ్నం, సాయంత్రం అమ్మగారు టీ చేస్తారు. ఆవిడ టీ చాలా బాగా చేస్తుంది. ఎలాగూ వంకాయలిచ్చావు. ఇవాళ అమ్మగారి వంట రుచి చూద్దువుగాని. తర్వాత వచ్చి నువ్వన్నట్టుగానే కూర పట్టికెళ్లు" అని పాల గిన్నెతో వంటింట్లో కెళ్లేడు విశ్వేశ్వర్రావు నవ్వుకుంటూ.

సాయంకాలం పాలు పొయ్యడానికి వచ్చినప్పుడు శీను పొద్దుట తనకి కూరతో ఇచ్చిన టిఫిన్ బాక్స్ అమ్మగారి చేతిలో పెడ్తూ, "ఇంచక్కా ఒండేరమ్మా గుత్తొంకాయ కూర. ఎంతో రుసిగా వున్నాది. నేనూ, లాచ్మి కూడా ఎంతో ఇష్టంగా తిన్నాం" అని చెప్పేడు సంతోషంగా.

హేమలత నవ్వింది. "నువ్విచ్చిన కాయలున్నాయి చూడూ, వాటిల్లో ఉందిరా రుచి అంతా. చాలా లేత కాయలు. అవి ఎవరొండినా బాగుంటాయి!"

"మీ వంట బాగుందని అంటే ఆవిడ ఒప్పుకోదురా శీనూ. తను వండినదంతా తిన్నవాళ్లు ఖాళీ చెయ్యడమే ఆవిడ కోరేది. మనం బాగుందన్నా, బాగులేదన్నా ఆవిడకి పట్టదు" – విశ్వేశ్వర్రావు భార్యవేపు ఆప్యాయంగా చూసేదు!

"మల్లీ ఇంకోసుట్టు మా బాబుగనీ కూరలు దెస్తే, ఇక్కడి కట్టు కొచ్చి మీ కిస్తానమ్మా. మీ రొండుకు తిని నాకూ ఎడుదురుగాని!"

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

జంధ్యాల మాలతి

# సంపెంగతావి

కథాపీఠం

పూవుకు తావి లాంటిది - స్త్రీ పురుషుల అనుబంధానికి వివాహబంధం.

**- వసుంధర**

పచ్చటి తాటాకు పందిరి...దానికి అటూ యిటూ పచ్చి కొబ్బరి మట్టలు. ఆ పందిట్లో...పెళ్ళికి వచ్చిన బంధువులు హడావుడిగా తిరుగుతున్నారు. అంతా పెళ్ళికి తరలివెళ్ళే ప్రయత్నంలో వున్నారు.

డాబాపై గదిలో నిశ్చల్...అతని బుగ్గన కాటుక చుక్క, నుదుట కళ్యాణ తిలకం, కాళ్ళకు పారాణి, తెల్లటి లాల్చీ పైజామాలో పెళ్ళికళ చక్కగా ఉట్టిపడుతోంది. కానీ, అతని ముఖంలో చిన్నపాటి కలవరం కలబడ్తోంది. ఇన్నాళ్ళూ అతనికి లేని...తెలియని ఓ అలజడి... ఇప్పుడతని మనసుని ఊపేస్తోంది.

❖ ❖ ❖

చిన్నప్పట్నుంచీ నిశ్చల్‌కి భయమన్నది తెలీదు. చెట్లెక్కేవాడు, గోడలెక్కేవాడు, దూకేవాడు, చెరువు అలుగుల్లో ఆడుకునేవాడు, కాలువల్లో ఈత కొట్టేవాడు. అన్నీ వయసుకి మించిన ఆటలే! కొంచెం పెద్దయ్యాక షేక్స్పియర్ని చదివే ప్రయత్నం చేశాడు. ఐన్‌స్టీన్‌ని అర్థం చేసుకునే పనిలో పడ్డాడు. ఇద్దరూ అర్థమైనట్లే అర్థమై...ఏమీ అర్థంకాక - పోయినా అతనేమాత్రం తబ్బిబ్బు పడలేదు. వారిద్దర్నీ అర్థం చేసుకోగలిగే దారిని, సూత్రాన్ని కనుక్కొన్నాడు. కానీ, ఇప్పటి పరిస్థితి అంత సులువుగా అనిపించట్లేదు.

వేలు పట్టుకొని, తప్పటడుగుల్నుంచి సరిగ్గా నడిచేలా నేర్పిన అమ్మ...లెక్కల్లో తప్పులు సరిదిద్ది, సరైన సమాధానాలు వచ్చేలా నేర్పిన నాన్న...ఏడడుగుల సంబంధంలోకి, ఏ సమీకరణాలకూ అందని బంధంలోకి నెట్టేస్తున్నారు. మరి తనెలా నెట్టుకొస్తాడో!?

ఈ ఆలోచన అతన్ని నిశ్చింతగా వుండనివ్వటం లేదు. ఇప్పటి దాకా తన మనసుని ఆకాశంలా పరిచాడు. అన్నీ బాహాటమే! అంతా స్వేచ్ఛామయమే! ఇకముందు అలా కాదుట. లౌక్యం అవసరమౌతుం దట. ఫ్రెండ్సందరూ తమకు తోచిన విధంగా చెప్తుకుంటూ వచ్చారు. పెళ్లైనవాళ్లు చెప్పారంటే అర్థముంది. పెళ్ళికాని ఫ్రెండ్స్ కూడా సమయం దొరికిందికదాని చెప్తుంటే అతనికి చిర్రెత్తు కొచ్చింది. ఎందుకొచ్చిన ఈ పెళ్ళితంటా అనిపించింది.

అలాగని...అతనేం పెళ్ళికి వ్యతిరేకం కాదు. మరిక అమ్మాయి నచ్చలేదా అంటే ఏం చెప్తాడు? కనుముక్కుతీరు బాగానే వుంది - ఇప్పటికి....'నచ్చింది' అంటే సరిపోతుందా? ఇకముందు కూడా 'అలా' నచ్చాలిగా! అలా నచ్చటమంటే అందం విషయం కాదు - మనసుని తాకే సౌందర్యం గురించి! ఇప్పటి...ఆమె కళ్ళల్లో మెరుపు, తన చుట్టూ వున్నవాళ్ళని ఆప్యాయంగా పలకరించే పలకరింపు ఎప్పటికీ వుంటాయా? తనతో జీవితాన్ని పంచుకునే అమ్మాయి ....తనని అర్థం చేసుకుని, ఆమెను అర్థం చేసుకునే అవకాశం ఇస్తుందా? ముందు ముందు జీవితం ఎలా సాగుతుంది? - ఇవీ ప్రస్తుతానికి నిశ్చల్ అలజడికి కారణాలు. అప్పుడప్పుడు అతనికి 'ఎక్కువగా ఆలోచిస్తున్నానా' అని కూడా అనిపించకపోలేదు.

ఇంట్లో పెళ్లి ప్రస్తావన వచ్చినపుడు 'ఆలోచించుకోవాలి' అన్నాడు.

అప్పుడు...వాళ్ళమ్మ సరిత అడిగింది - 'ఎవర్నైనా ఇష్టపడ్డావా? అలాగైతే చెప్పు...ప్రయారిటీ ఎప్పుడూ నీ ఇష్టానిదే' - అని.

'అలాంటిదేం లేదు' అని జవాబిచ్చాడు.

'పోనీ...నీ దృష్టిలో ఎవరైనా ఉన్నారా? చెప్పు...మేం వెళ్లి మాట్లా డ్తాం' అన్నాడు వాళ్ళ నాన్న గోపాలం.

'ఎవరూ లేరు' అన్నాడు.

'మరి దేనిగురించి ఆలోచించుకోవాలన్నావు? అసలు... నీకెటు వంటి అమ్మాయి కావాలో చెప్పు...?' అని ఇద్దరూ కల్సి అడిగారు.

'నా గురించి నాకన్నా మీకే బాగా తెల్సు. అదేదో మీరే చూడండి. నేనెటువంటి రిస్క్ తీసుకోదల్చుకోలేదు. మీ ఛాయిసే నా ఛాయిస్' అని ఖచ్చితంగా చెప్పాడు.

'అమ్మాయిని చూసుకోవాలంటే తనలాంటివాడికి చేతనయ్యే పనికాదు' అనుకున్నాడు తను.

అతను చూసిన మేరకు...పెద్దలు చేసిన పెళ్ళిళ్ళలో హాయిగా వున్నవాళ్ళున్నారు. తన్నుకొని విడాకులు తీసుకున్నవాళ్ళున్నారు. ప్రేమించి పెళ్ళిచేసుకున్నవాళ్ళలో....ఆనందంగా వున్నవాళ్ళున్నారు. సరిపడక విడిపోయిన వాళ్ళున్నారు. లివింగ్ టుగెదర్ పేరుతో జీవితాంతం కట్టుబడి వున్నవాళ్ళని...వేళ్ళమీద కూడా లెక్కపెట్టలేం. చాలావరకు మన సొసైటీలో...ఈ సిస్టమ్ సక్సెస్ అవలేదనే చెప్పాలి.

'మరి ఈ మూడింటిలో ఏది ఎంచుకోవాలి? అనే ఫీలింగులోనే ఆలోచించుకోవాలి అన్నాడు. తీరా ఆలోచించాక, ఇన్ని రకాల మందినీ చూశాక...అదేదో అమ్మానాన్నల మీదే వేస్తే బాగుంటుంది

అని అనిపించిందతనికి.

వాళ్ళే ఇక... ఈ సంబంధం తెచ్చారు. పెళ్ళికూతురి పేరు అఖిల. గోపాలం చిన్నప్పటి స్నేహితుడి కూతురే. ఒక ఊరి వాళ్ళే. ఆ ఊర్నించి బయట కొచ్చేసినా...వాళ్లు అప్పుడప్పుడూ కలుసుకుం టూనే వుంటారు.

నిశ్చల్, అఖిలకు చూడటానికి వెళ్ళిరమ్మన్నప్పుడు, 'మీరామ్మా యిని చిన్నప్పట్నుంచీ చూస్తున్నారు. పైగా వాళ్ళు మీరు బాగా తెల్సు కదా! ఇంక నేను చూసేదేంటి? అయినా.,..నేనామ్మాయిని చూశాను కదా ఇదివరకు?' అన్నాడు...

'ఒరేయ్! నీవు చూడాలనుకోకపోయినా, ఆ అమ్మాయి నిన్ను చూడాలనుకోవచ్చుగా! మాట్లాడకుండా వెళ్ళి చూసిరా' అన్నాడు గోపాలం.

'ఈ నాన్నెప్పుడూ ఇంతే...అవతలివాళ్లకోసమే మాట్లాడ్తారు' అంటూ వాళ్లమ్మ దగ్గర విసుక్కున్నాడు నిశ్చల్.

'అదేం కాదు కానీ, మీరిద్దరూ కూడా మాట్లాడుకోవాలిగా' అంది సరిత.

'అయినా ఏం మాటలుంటాయి? అదీకాక...మాట్లాడాలని నా కనిపించాలిగాని, ఒకరు మాట్లాడమంటే మాట్లాడటం అన్నాచు రల్‌గా ఉండదూ?' అన్నాడతను.

ఇదంతా చూస్తున్న నిశ్చల్ ఫ్రెండ్ రామ్...

'మాట్లాడుకోటం వల్ల ఒక అవగాహన వస్తుంది' అన్నాడు...

ఈ స్టేట్‌మెంట్‌ని నిశ్చల్ నమ్మాడు.

'ఎవరైనా ఇలాంటప్పుడు మాట్లాడుకునేవి పైపై మాటలే. ఒక ఫేస్ మాత్రమే కనబడుతుంది. ఇంకో ఫేస్ కనబడదు. అటలీస్ట్ కనబడనీకుండా చేస్తారు. దానివల్ల లాభమేంటి?' – ఇదీ నిశ్చల్ అభిప్రాయం.

'ఇంత చెప్తాడే ఈ రామ్...వీడికీ, వీడి వైఫ్‌కి ఎప్పుడూ వాదనలే. ఒకరికొకరు బాగా అర్థమయ్యారేమో...ఒకటే ఫైటింగ్. అలాగని వాళ్ళేం విడిపోరు. కలిసి పోట్లాడుకుంటూ కలిసి జీవిస్తుంటారు' అనుకున్నాడు. ఆ మాటే రామ్‌తో అన్నాడు.

'అదే వివాహబంధం...నీకు తెలీదు' అన్నాడు రామ్.

'యూజ్‌లెస్ ఫెలో' – తిట్టుకున్నాడు నిశ్చల్.

ఇక శ్యామ్‌గాడు....వాడి పెళ్లిచూపులప్పుడు....

'మీ అభిరుచులేంటి' అని డ్రమెటిగ్గా అడిగితే...

'వీణ వాయించటం' అని చెప్పిందని....తెగ మెచ్చేసుకున్నాడు. మహా మురిసిపోయాడు. పెళ్ళయ్యాక వాడామ్మాయిని వీణ వాయించమని అడిగికానీ, ఆ అమ్మాయి తనంతట తాను వాయించి గాని ఎరుగరు. చివరికి, వీణకు పట్టిన దుమ్మును, ఫర్నీచర్‌తో పాటే తుడుస్తుంటాడు – అలా తుడుస్తున్నప్పుడు పొరపాటున దానంతటది మోగాలి తప్ప!! ఆ మాత్రం శ్యామ్‌గాడు కూడా అప్పు డప్పుడూ వాయిస్తున్నాడనే చెప్పాలి.

మరిక వంశీ...వాడి పెళ్లిచూపులప్పుడు...స్టైల్‌గా...'యోగా చేస్తా...జాగింగ్ చేస్తా' అని కోతలు కోశాడు. వెధవ...రోజూ 9 గంటల దాకా నిద్ర కూడా లేవడు. ఇక ఆ అమ్మాయిని మీ హాబీస్ ఏంటని అడిగాడట. 'కాయిన్స్ కలెక్షన్' అందిట. దక్షిణాఫ్రికా, చైనా, జపాన్‌వి చూపించిందట కూడా. పెళ్ళయ్యాక కాయిన్స్ కలెక్షన్ మాత్రమే మిగిలింది. వాడి పర్స్ ఖాళీ!

ఇవన్నీ విన్నాక మాట్లాడుకోవటంపై నమ్మకం పోయింది నిశ్చల్‌కి. అదీ కాకుండా, సెల్‌ఫోన్‌లో గంటలు గంటలు కబుర్లు... చూస్తుంటే చాలా ఆశ్చర్యంగా వుంటుందతనికి...'ఇక తర్వాత మాట్లాడుకునేందుకు మాటలేమైనా మిగుల్తాయా వీళ్ళకు' అనుకు న్నాడు. ఇదంతా చాలా ఆర్టిఫిషియల్‌గా తోస్తుందతనికి.

ఇంతకూ...అఖిలను చూడటానికి వెళ్లక తప్పలేదు నిశ్చల్‌కి. వెళ్ళాడు గానీ ఏం మాట్లాడాలో తోచలేదు. పేరు – అఖిల...తెల్సు. చదువు – ఎమ్.ఏ సైకాలజీ...తెల్సు. ఇక హాబీస్! ఎంత పేల్‌గా

(మిగతా భాగం పత్రికలో చదవండి)

## కథాపీఠం

## పురస్కారం వివరాలు

ప్రత్యేక న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన కథలకు **'కథాపీఠం పురస్కారం'** (రు.1,116/-) అందజేస్తున్నాము. దీంతోపాటుగా ఒక జ్ఞాపిక కూడా కథారచయితకు పంపడం జరుగుతోంది.

ఈ శీర్షికకు పరిశీలనార్థం కథలను ప్రత్యేకించి పంపవచ్చు. మాకు ప్రచు రణార్థం అందిన కథల నుంచి కూడా ఈ పురస్కా రానికి కథలను ఎంపిక చేయడం జరుగుతోంది.


ఈ పురస్కారాన్ని ఎవరైనా తమ తరఫునగానీ, తమవారి తరఫునగానీ అందజేయ వచ్చును. అందుకుగాను **రు.1500/-** పంపవలసి ఉంటుంది.

– సం.

## చింతలచెరువు సువర్చల

# విశ్వకవి రవీంద్రుని ఆదర్శ విద్యాలయం

# శాంతినికేతన్



విశ్వకవి రవీంద్రనాథ ఠాకూరుకు ఆధునిక భారతీయ సాహిత్యంలోనేగాక ప్రపంచ సాహిత్యంలోనే ఒక విశిష్ట స్థానం వున్నది. ఆయన ప్రతిభ సర్వతోముఖమైనది. ఆయన సందేశం సార్వజనీనమైనది. ఆయన కవిత్వం సార్వకాలికమైనది.

సమకాలిక ప్రపంచంలో భారతదేశానికి విశిష్ట గౌరవం సమకూర్చిన త్రిమూర్తులు మహాత్మగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, రవీంద్రనాథ ఠాకూర్ – వీరి మార్గాలు భిన్నమైనా లక్ష్యాలు వొకటే – జాతీయ విముక్తి, సమైక్య మానవత వారు ప్రతిపాదించిన ఆశయాలు. వీరిలో మొట్టమొదట భారత జాతీయోద్యమంలో పాల్గొని తన కవితాశక్తితో ప్రజలను ఉత్తేజపరచి నిర్మాణ కార్యక్రమాలను రూపొందించిన ఘనత రవీంద్రునికి దక్కింది. అనేక రంగాలలో ఆనాడాయన ప్రవచించిన విధానాలూ, ప్రవేశపెట్టిన పథకాలూ స్వతంత్ర భారతంలో అనేక ప్రణాళికలకు ఒరవడులయ్యాయి.

రవీంద్రుడు క్రీ॥శ॥ 1861 మే నెల 7వ తేదీన జన్మించారు. శారదాదేవి, దేవేంద్రనాథ్‌లు ఆయన తల్లిదండ్రులు. ఈ దంపతులకు కలిగిన 15 మంది సంతానంలో 14వ వాడు రవీంద్రుడు. చిన్న వయస్సులోనే రవీంద్రుని తల్లి మరణించింది.

సిరిసంపదలున్నా, పెక్కుమంది సోదరులున్నా రవీంద్రుడు బాల్యంలో ఒంటరితనాన్ని అనుభవించాడు. అప్పటి తన స్థితిని ఆయన "సామాన్యంగా వసంతవాసరములు నన్ను కలవరపెట్టేవి. తెలివి దీపమువలె వెలుగుతున్నా, ఏదో ఉన్మాదం ముసుగువలె మీద పడేది. పిచ్చిపిల్లవానివలె సన్నని మల్లురుమాలులో జాజిమొగ్గలు మూటగట్టుకొని ఊరకనే తిరిగేవాడిని. అప్పుడప్పుడు అప్రయత్నంగా ఆ జాజివిరుల మూటను బుగ్గలకు అద్దుకొనేవాడను. నెన్నుదుట ఒత్తుకొనేవాడను. ఆ మొగ్గలు తాకినప్పుడల్లా మా తల్లి అల్లారు ముద్దుగా పుడికిపుచ్చుకొన్నట్లు, ఆమె శుభ్రస్నిగ్ధాయలీ చుంబనము స్మృతికి తగిలేది. ప్రేమారుణములయిన ఆమె వ్రేళ్ల నన్ను దువ్వుతున్నట్లూ, ఆ వాత్సల్యాపులకలు నాలో ప్రవహించుచున్నట్లూ స్ఫురించేది" అని తెలిపారు.

దేవేంద్రనాథుడు మహర్షి. ఆయన ఒడిలో రవీంద్రుడు ఎన్నో విలువైన విషయాలు తెలుసుకున్నాడు. బాల్యదశ దాటీదాటని వయసులోనే రవీంద్రునికి హిమాచల దర్శన భాగ్యమబ్బింది. దేవేంద్రనాథుడు హిమాలయాలకు వెళ్తూ రవీంద్రుని తనవెంట తీసుకొని పోయారు. ఆ సంచారంలో వారు ఒక వూరు పరిసరాలలో విడిది చేశారు. అక్కడి అపూర్వ సంధ్యాదర్శనం రవీంద్రుని మనసుపై ప్రగాఢమైన ముద్ర వేసింది. శాంతినికేతన్ స్థాపనకు రవీంద్రునికి చిన్ననాటి యీ అనుభవం ప్రేరణ అయింది. దేవేంద్రుడు అక్కడ ఇరవై ఎకరాల పొలం కొన్నారు.

హిమాలయ సానువుల సౌందర్యాన్ని రవీంద్రుడు "పర్వతరాజు పెంచిన ఆ మహా వృక్షములు తలవంపులెఱుగని ధీరధానుష్కులలాగ ఉత్తిష్ఠులై ఉన్నాయి. వాటి నీడల్లో వృద్ధతాపసుల ముందు ఆడుకొంటున్న ఆశ్రమ కన్యలాగ ఒక చిన్న సెలయేరు చెరలాడుతూ, పాచిపట్టిన రాళ్ల సందులగుండా ఎక్కడికో పోతున్నది. దూరదూరంగా హిమాలయ శిఖరాలు నక్షత్ర కాంతులతో మిలమిలలాడుతున్నవి" అని వర్ణించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు – "మా తండ్రి యెన్నడూ కీడు శంకించేవాడు కాడు. మేము స్వేచ్ఛగా తిరిగితే ఏదో ఆపద వస్తుందని భయపడే వాడు కాడు. అడవిలో తిరగటానికి అడ్డుపెట్టనట్లే అనంతర జీవితంలో నా త్రోవ నేను కనుగొనడానికి స్వేచ్ఛ నిచ్చాడు"

రవీంద్రుని సాహిత్య సృజన 'ప్రభాత్ సంగీత్' కావ్యంతో ప్రారంభమైంది. ఒకనాటి ప్రభాతంలో ఆయన మనసులో ఒక మెరుపు తళుక్కుమన్నది. కన్నీళ్ళతో కష్టాలతో చీకటి గుహలాగా తోచిన జీవితంలో ఒక్కసారిగా వెలుగు వెల్లివిరిసింది. ఆనంద సౌందర్యకాంతి తరంగాలు చెలరేగి నవ్యాశలతో నవనవోన్మేషంగా జగత్తంతా వినూత్న శోభలు వెదజల్లింది. ఆ అనుభూతి కలిగించిన

పారవశ్యానికి ప్రతిరూపమే 'సెలయేరు మేలుకొన్నది' (నిర్ఘరేర్ స్వప్నభంగ్) అనే కావ్య ఖండిక.

చీకటి గుహాంతరంలో నిద్రిస్తున్న సెలయేరు దూరాన వినబడే సాగరాహ్వానాన్ని ఆలకించి త్రుళ్ళిపడి లేచి కళ్లు తెరుస్తుంది. శిలల సంకెళ్ళను పటాపంచలు చేస్తూ పరవళ్ళు తొక్కుతుంది. సముద్రంలో లీనమై సాఫల్యం పొందుతుంది.

రవీంద్రుని కవితకు ఉపనిషత్తులు నేపథ్యాన్ని సమకూర్చాయి. తోటల్లో పూచే ప్రతి పువ్వూ ప్రభువు పంపిన మౌన ప్రణయలేఖయే. జీవితానుభవాలనుంచి దూరంగా తొలగిపోయి, ఆనందాలను, పెడ మొగంతో ఏవగించుకొని నీరసమైన శుష్కవేదాంతాలు వల్లించే విరాగులంటే రవీంద్రునికి కంటగింపు.

సుప్రసిద్ధ కవి బంకించంద్ర ఛటర్జీ రవీంద్రుని ప్రభాత్ సంగీత్ కావ్యాన్ని మిక్కిలి ప్రశంసించాడు. రవీంద్రుని రేపటికవిగా అభి వర్ణించాడు.

చైతాలీ, సోనార్ తరీ వంటి కావ్యాలలో రవీంద్రుడు అశ్లీల స్పర్శ అణుమాత్రం కూడా లేని మధురమైన ప్రణయభావాలు ప్రసా రం చేశారు.

రవీంద్రుడు తన 17వ ఏట అన్నగారి వెంట ఇంగ్లాండు వెళ్ళారు. షేక్స్పియర్, బైరన్‌ల రచనలు ఆయనకు బాగా నచ్చాయి. బ్రిటిష్ వారి సంస్కృతిని ఆయన బాగా అర్థం చేసుకున్నారు.

రవీంద్రుని కవితలో ప్రధానమైనది జీవేశ్వరుల అనుసంధాన ప్రయత్నం. ఈశ్వరుడు రవీంద్రునికి జీవన జలధిని దాటించే నావకు కర్ణధారిగా తోచారు.

కవిత్వ రచనలోనేగాక రవీంద్రుడు ఇంకా అనేక రంగాలలో ప్రజ్ఞాశాలి. ఆయన చిత్రకారుడు, సంగీతవేత్త, విద్యా ప్రబోధకుడు, సంఘ సంస్కర్త, తత్త్వవేత్త, ప్రజాసేవకుడు, సౌందర్యాధకుడు, మానవతావాది.

కవిత, కథానిక, నాటకం, నవల, వ్యాసం, విమర్శ, ఆత్మకథ – అన్ని సాహిత్య ప్రక్రియలలో రవీంద్రుడు మేలి రచనలు చేశారు.

స్వేచ్ఛ, సమానత్వం, మానవతా విలువలను పెంపొందించేం దుకు రవీంద్రుడు 1901లో ఇరవైయవ శతాబ్ది ప్రారంభంలో తన ఎస్టేట్‌లో శాంతినికేతన్ విద్యాలయాన్ని ప్రారంభించారు. మొదట ఈ సంస్థకు బ్రహ్మచర్యాశ్రమం అని పేరుపెట్టి తర్వాత శాంతి నికేతన్‌గా మార్చారు.

ఈ విద్యాసంస్థలో విద్యార్థులు దగ్గర నుండి ఎటువంటి రుసుము వసూలు చేయకూడదని రవీంద్రుని సంకల్పం. దీనివల్ల ఆయన ఆర్థికస్థితి ఒడిదుడుకులకు లోనైనది. అయినా ఆయన వెనుదీయ లేదు.

దురదృష్టవశాత్తూ శాంతినికేతన్ ప్రారంభించి ఏడాది గడవక ముందే రవీంద్రుని భార్య మృణాళినీదేవి మరణించింది. సతీవియో గానికి తల్లడిల్లిపోయిన రవీంద్రుడు దుఃఖాన్ని దిగమింగుకొని తన రచనా వ్యాసంగాన్ని కొనసాగించారు. తన పరితాపాన్ని ఆయన 'స్మరణ' కావ్యంలో వెల్లడించారు.

శాంతినికేతన్ అభివృద్ధికి చాల శ్రమించారు. ఎన్నో త్యాగాలు చేశారు.

శాంతినికేతన్ నిర్వహణలో ప్రాచీన భారతీయ సంస్కృతిని అనుసరించి, విశాలమైన వృక్షచ్ఛాయల్లో సుఖావిష్టులైన గురుశిష్యుల సంభాషణ రూపంలో విద్యాబోధనను సాగించారు. ఆరుబయటలోనే విద్యాభ్యాసమంతా – విద్యార్థులు ప్రకృతి వొడిలో జీవించాలని రవీంద్రుని తలంపు. పట్టణవాసపు రణగొణ ధ్వనులకు దూరంగా ప్రశాంత వాతావరణంలో విద్యాభ్యాసం జరగాలని ఆయన ఉద్దేశ్యం.

పిల్లలు హాయిగా ఆడుకుంటూ, పాడుకుంటూ చదువు నేర్చుకోవా లంటారాయన. పిల్లల్లో సహజంగా వుండే అమాయికత్వం వాళ్లు విద్యావంతులైన తర్వాత అంతరించి పోకూడదంటారు.

పట్టుపీతాంబరాలతో సకలాభరణ భూషితుడైన బాలుడు తోటి పిల్లలతో హాయిగా ఆడుకోలేడు. అడుగడుగునా అలంకారాలు అడ్డు వస్తాయి, స్వేచ్ఛ వుండదు.

ఒక అందమైన కవితలో రవీంద్రుడు "సముద్రతీరంలో పిల్లలు యిసుకతో బొమ్మరిళ్ళు కట్టుకుంటున్నారు. గవ్వలతో ఆడుకుంటు న్నారు. రాలిన ఆకులతో పడవలు చేసి కెరటాల్లో వదిలిపెడుతు న్నారు. వాళ్ళకు ఈదటం రాదు – వల విసరటం చేతకాదు. ముత్యాలు, రత్నాల కోసం వలలు విసిరేవాళ్ళు విసరుతున్నారు. గుప్త నిధులు అక్కరలేని పిల్లలు హాయిగా గవ్వలతో ఆడుకుంటు న్నారు" అని బాల్య జీవితపు మాధుర్యాన్ని వర్ణించారు.

విద్యార్థులు మానసికంగా ఎదగటానికి నాలుగు గోడల మధ్య వుండే తరగతి గది వాతావరణం తగదని ఆయన భావించారు. బుద్ధి వికసించటంతోపాటు హృదయోల్లాసం కూడ కలిగించేదే నిజమైన విద్య. పరిపూర్ణ మానవుడిగా రూపొందించే జ్ఞాన సము పార్జనమే విద్య పరమార్థమని ఆయన విశ్వాసం.

విద్యార్థులను సంఘానికి దూరంగా, సామాజిక బాధ్యతలను విస్మరించే విధంగా ఆయన తయారుచేయదలచలేదు. బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దటమే ఆయన లక్ష్యం.

గాంధీజీ ప్రచారంలోకి తెచ్చిన బేసిక్ విద్యావిధానానికి మూల భూతమైన కార్యాచరణ శాంతినికేతన్ విద్యాబోధనలో వున్నది. స్వేచ్ఛ, ఆట, పాటలున్నా విద్యార్జన దశలో కాయకష్టము, వస్తువుల ఉత్పత్తి అవసరం లేదని రవీంద్రుడు తలచారు. బేసిక్ విద్యా విధానానికి

డాక్టర్ కడియాల రామమోహనరాయ్

కరఁగి పోఁగోరు ధూపమ్ము పరిమళమున,
పరిమళము ధూపమును జుట్టి పాయనీదు;

స్వరము లయబద్ధమై తృప్తి వడఁదలంచు,
లయ శమింపఁగఁగోరు స్వరాంకమందు;

భావ మభిలాషఁ గొనును రూపమ్ముఁ దాల్ప,
భావమున రూపము విముక్తిఁ బడయఁగోరు;

దాస్యము తపించు స్వాతంత్ర్య తరణిఁ జూఁడ,
దాస్యనిశి నిద్దురింప స్వాతంత్ర్య మెలయు;

కోరు పరమాత్మ జీవాత్మ గుణధనమ్ము,
నెమకు జీవాత్మ పరమాత్మ నిర్గుణతను;

సృష్టి లయముల నడుమ విస్పష్ట రీతి
సాగు నీ నిత్యనాటక సారమేమి?

భావ రూపమ్ములకు మధ్య ప్రత్యహమ్ము
పరఁగు నీ రాకపోకల వైనమేమి?

Rabindranath Tagore

(1896 సంవత్సరములో తన వంగపద్య సంకలనపు తొలి ప్రచురణకు, రవీంద్రుడు రచించిన పీఠికా కవిత.)

(తెలుగుసేత : కొంగర జగ్గయ్య)

శాంతినికేతన్ విద్యాబోధనకు వ్యత్యాసం ఇక్కడనే వున్నది.

శాంతినికేతన్ బోధనలో హస్తకళలకు తగినంత ప్రాధాన్యం వున్నది. చిత్ర, శిల్ప కళలు నేర్పించే వారు – పిల్లలు చిన్న చిన్న కళాఖండాలను రూపొందించి తమ సృజనాశక్తికి రూపం ఇచ్చే వారు.

కుల, మత, జాతి సరిహద్దులను దాటి విద్యార్థులు అంతర్జాతీయ భావనను పెంపొందించు కోవలసిన రవీంద్రుడు విద్యార్థులను ఉద్భోధించారు.

1905లో బ్రిటిష్‌వారు చేసిన బెంగాల్ విభజనను దేశభక్తులు వ్యతిరేకించారు. విభజించి పాలించాలనే బ్రిటిష్‌వారి దమననీతిని ధిక్కరించారు. రవీంద్ర కవీంద్రుడు బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. సోనార్ బంగ్లా గీతం రచించి దాన్ని స్వయంగా ఆలపిస్తూ రవీంద్రుడు కలకత్తా పురవీధులలో జరిగిన ఊరేగింపులో పాల్గొన్నారు. బెంగాల్‌ను బంగారు భూమిగా అభివర్ణించిన సోనార్ బంగ్లా గీతం ప్రజలను ఆనందపరవశులను చేసింది. ఈ గీతం ఇప్పటి బంగ్లాదేశ్ జాతీయ గీతమైంది.

అచిరకాలంలోనే రవీంద్రుడు రాజకీయాలకు స్వస్తిచెప్పి శాంతినికేతన్ అభివృద్ధిపై సాహిత్య సృజనపై దృష్టిని కేంద్రీకరించారు.

'గీతాంజలి'లో చాలా భాగం 1907–1910 సంవత్సరాల మధ్య కాలంలో ఆయన రచించారు – శాంతినికేతన్‌లోని మావిష్ణతల కమ్మతావులు, వెన్నెల రాత్రుల చల్లని శాంతి వీటిలో ప్రవేశించాయి. ఈ గీతాలలో ఎక్కువ భాగం ప్రకృతి పరిష్వంగంలో రచించినదని రసజ్ఞులు పోల్చుకో గలరు.

1912లో రవీంద్రుడు బొంబాయి నుండి నౌకలో లండన్ ప్రయాణమయ్యాడు. ఆయనకు తోడుగా కుమారుడు రతీంద్రనాథ్, కోడలు ప్రతిమాదేవి వున్నారు. నౌకలో ప్రయాణిస్తూ రవీంద్రుడు తన బెంగాలీ కవితలను – గీతాంజలి, గీతా మూల్య, ఖేయా, శిశు, చైతాలి, కల్పన,

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# అనగనగా ఒక ఈగ ఇల్లలుకుతూ.....



*(గత సంచిక తరువాయి)*

**6**

అరవై ఆరు గంటల ముప్ఫై మూడు నిముషాల మూడో సెకండుకు ఈగమ్మ 'మాయాసరోవరం' ఒడ్డుకొచ్చి వాలిపోయింది ఈగమ్మ. కిందకు చూస్తే ఒక్క నీటి చుక్క లేదు. అన్నీ అరవై తొంభై అంతస్తుల భవనాలు కన్పించాయి! అందుకే దీన్ని మాయా సరోవరం అంటారేమో? విశాలమైన రోడ్లు, అందమైన ఇళ్ళూ, మైదానాలూ – అబ్బో అదో ఇంద్రలోకంలా ఉంది. ముందుగా కనిపించిన తెల్లజాతివాడ్ని పలకరించింది. మాయాద్వీపంలో సర్పకన్య సహవాసంతో నేర్చుకొన్న ఇంగ్లీషు నాలెడ్జి పనికొచ్చింది.

"ఈజిట్ మాయాసరోవర్?" అని అడిగింది.

"నో! ఇటీజ్ సిలికాన్ వ్యాలీ!" అనడంతోనే ఈగమ్మకు ప్రాణం లేచివచ్చింది. మాయల కొండయ్య కొడుకు గండయ్య సిలికాన్ వ్యాలీలో వుంటున్నాడని ఆ మధ్య కొండయ్య కనిపించి చెప్పాడు. కొండయ్యదీ తమదీ పక్కపక్క ఇళ్ళే! ఈగమ్మ తండ్రి రైల్వే క్యాంటిన్ సర్వీసులో ఫుడ్ ఇన్‌స్పెక్టరుగా పనిచేసి రిటైరయ్యాడు. వాళ్ళ నాన్నతో కలసి ఈగమ్మ చాలా ఊళ్ళూ, పట్నాలూ చూసింది. ఎన్నో పరిచయాలు. ఎందరెందరో తెలిసిన వాళ్ళున్నారు. నాన్న రిటైరయి సింగరాయకొండలో సెటిలయ్యారు. అమ్మ అప్పల మ్మేమో తన సొంతూరు శ్రీకాకుళంలో సెటిలయిపోమని గొడవ చేస్తే నాన్న ఒప్పుకోల! ఆ రోజుల్లో మొగుళ్ళ మాటే చలామణి అయ్యేది! అల్లదిగప్పుడు మాయల కొండయ్య కళాసిగా రిటైరయి సింగరాయకొండ మా ఇంటి పక్కన గుడిసేసుకొని సెటిలయ్యాడు. కొండయ్య కొడుకు శానా కుశాలయినోడు. కూడికలు, తీసివేతలు, ఎబిసిడిలు నేర్చుకొని, ఏకంగా కంపూటరు సదువులు సదివేసి, అమెరికా వెళ్ళి సిలికాన్ వ్యాలిలో సెటిలయిపోనాడు. ఎళ్ళిన ఆరు నెల్లకే అయ్యకు కేజిడు డాలర్లు పంపాడు. కొండయ్యకు ఏభై అయిదు కంటే ఎక్కువ లెక్కేయడం రాదు. రిటైరయేనాటికి కొండయ్య కొచ్చిన జీతం అంతవరకే! ఆపైన లెక్కేయడం రాదు. అందుకని తూకమేసి చూసుకునేవాడు. అదుగో ఆ లెఖ్కన మా అయ్య దగ్గరకొచ్చి కొడుకు కేజీ డాలర్లు పంపాడని సెప్పాడు. మూడు నెల్లు తిరక్క ముందే అమెరికా వాడి డబ్బుల్తో ఆరంతస్తుల భవనం లేపేసినాడు కొండయ్య – గుడిసె తీసేసి! ఇప్పుడా కొండయ్య ఇంటిపక్కన మా ఇల్లు ఈగల్లింత అయిపోయింది.

మా అయ్య బతికుండగా, "ఫుడ్ ఇన్‌స్పెక్టరి చేసినోడ్ని నేను. కళాసోడు వాడు. వాడికి నేనిప్పుడు ఈగల్లే దోమల్లే కన్పిస్తున్నాను!" అంటూ బాధపడీ పడీ చివరికి నామీద పడేవాడు!

"కొడుకైతే సదూ సెప్పించి అమెరికా తోలేశేవాడ్ని! నువ్వు ఆడముండవు పుట్టినావుగందే? తూ నీయమ్మ!" – చుట్ట నోట్లో వున్న ఉమ్మంతా నట్టింట్లో ఊసేసాడు.


అమ్మ ఊరుకుంటదా? ఏంది? జైయ్యిన లేచేది!

"దానికి మాత్రం సదు సెప్పిస్తే అమెరికా పోయేది గాదా? ఈడేరిందని పద్దానుగో ఏటే దొంగసారా కాసెటోడికిచ్చి సేసినావుగాదా ఏంటి? నువ్వెందు కిచ్చినావో నాకు తెల్దేమిటీ? రోజుకో నాటు సారా శీసా ఇస్తాడనేగా? వాడు తాగి తాగి పెళ్లియిన మూడేళ్లకే అప్పలమ్మను ముండను చేసి బాల్చీ తన్నే సిందు. నువ్వు సత్తవులే! తాగి తాగి! ఆ పొట్టెట్టుందో చూసుకో?"

"ఓసోసి! నువ్వేంది పతివత్తవా ఏంటి? నువ్వు సాటు మాటుగా సారా తాగేసి సుట్ట తిరగేసి బుస్సు బుస్సుమని ఊదేస్తూ తాగడం నాకు తెలివదనుకుంటున్నావా ఏంటి? నోటి కాన్సరొచ్చి సత్తవ్ గుడ్సేటి ముండా"

"ఏందయ్యోయ్! నోటికేం తొస్తే అంత అంతున్నావ్? మా తమ్ముడు అన్నల్తో ఉంటాడు అడవుల్లో. సెప్పానంటే సిటికలో వచ్చి ఎంకౌంటరి చేసేస్తడు! గమ్మునుండు!"

"అబ్బబ్బ! మీ గొడవేంటి మధ్యలో? నా బాధలేవో నే చెప్పు కుంటా వుంటే?"



"ఎవరకు చెప్తున్నావే? ఇక్కడ మేంగాక ఎవరున్నారే?"

"ఎవరా? అటు రాసేటుడో. ఇటు సదివేటోడు? చూడు నా వంక ఎట్టా చూస్తున్నారో?"

"సార్లూ సారి చెప్పేస్తున్నా! ఇక నేను అడ్డురాను మీరు కథలోకి వెళ్ళి పడండి! అమ్మా! (జండరి రెస్పెక్టుగా) అయ్యా! చూడండి. రచయితకూ పాఠకుడి మధ్య పాత్రలు జొరబడటం అంటే ఇదే గదా?

సెప్పేటోడికి శాతకాకపోతే వినటోడు 'ఊ!' కొట్టుడు మానేస్తాడు. అప్పుడు చలాకిగా ఎండరయిపోతారు పాత్రలు మోసే టోళ్ళు.

వచ్చేస్తున్నా - వచ్చేస్తున్నా కథలోకి......

**7**

**ఈ**గమ్మ సిలికాన్ వ్యాలీ అంతా గాలించి జల్లించి వెతికి వెతికి ఏడో రోజున కొండయ్య కొడుకు గండయ్యను పట్టేసింది. ఎదురుగా నిలబడ్డ ఇంటిపక్క ఆడబడుచుని చూసి గండయ్య ఏమన్నాడో తెలుసా?

"ఐ డోన్ట్ నో యూ! గో! గో!" అనేశాడు.

ఈగమ్మకు వళ్ళు మండిపోయింది.

"నువ్వు సింగరాయకొండ సిన్నోడివని మాయల కొండయ్య కొడుకు గండయ్యవని నాకు తెలియదనుకుంటున్నావా? ఇంటి పేర్లో 'ల' తీసేసి, గండయ్యను గంధర్వ చేసేసి సూటూ బూటూ ఏసి, యాస బాసలు మార్చేసి నా పేరు 'మాయాగంధర్వుడు' అంటే నమ్మడానికి నేనెవర్ననుకున్నావ్? ఫుడ్ ఇన్‌స్పెక్టర్ - ఉండుండు మా అయ్య పేరే మర్చిపోయిన! పండక్కు ఇల్లలకుతూ నా పేరే మర్చిపోయినా? నాపేరెతుక్కుంటూ ఎతుక్కుంటూ ఛప్పన్న దేశాలు తిరిగి సిలికాన్ మాయాసరోవరంలోకి వచ్చేసరికి మా అయ్య పేరే మరిచిపోయిన!"

"యూ బిచ్చ్! గెట్ లాస్ట్!" అంటూ మాయాగంధర్వుడు వురఫ్ మారల గండయ్య ఈగను తోలినట్టు ఈగమ్మను తోసేసి టై బిగించేసుకున్నాడు.

"ఓసోసి! ఆ మాత్రం ఇంగ్లీషు నాకూ వచ్చు! మాట జారావంటే సెక్యూరిటీ చెకప్ చేయిస్తా? గుడ్డలొలిపిస్తా జాగ్రత్త! ఏమనుకున్నావో - ఇది అమెరికా! మనోళ్ళవి పెద్ద పెద్దోళ్ళవే వలిపిచ్చేశారు!"

మాయాగంధర్వుడ్ని చీదరించుకొని, మాయాసరోవరం, సిలికాన్ వ్యాలీలో కథల దాసును వెతుక్కుంటూ మూడు రాత్రుళ్ళూ మూడు పగళ్ళూ తిరిగి తిరిగి అలుపొచ్చి, కాస్త రిలాక్సయి పోదామని మిస్ యూనివర్స్ అందాల పోటీలు జరుగుతున్న హాల్లోకి టికెట్ కొనకుండానే వెళ్ళి ముందు వరస కుర్చీల్లో కూర్చుంది.

రాంప్ మీద కుంటినడకలు నడుస్తూ వయ్యారి భామలు ఒక్కక్కరే వస్తున్నారు. జీన్ ప్యాంటు, టీ షర్టులూ, అరాకొరా దుస్తులూ, అయ్యా లేకుండా అచ్చంగా బికినీలతో నూటారు దేశాల వగలాడీలు రాంపు మీద కథం తొక్కేసి పోయారు.

చివరాఖరికి నూట ఏడో దేశమైన పుణ్యభూమి నుంచి వచ్చిన మ్మాయి రాంపు మీద మెరిసిపోయింది! పసుపచ్చని గద్వాల చీరగట్టి, చిలక ముక్కు రంగు రవిక తొడిగి, నొసట ఉదయిస్తున్న సూర్యుడంత బొట్టు పెట్టుకొని, విశ్వంలోని చీకటంతా సాది కళ్ళకు కాటుక పెట్టుకొని ఇంద్రధనుస్సు ఏడు రంగుల పారాణి పెట్టుకొని, అచ్చు లచ్చిందేవిలా వచ్చిన పేరమ్మను చూసి పానల్ జడ్జీలు మూర్ఛపోగా సభాసదులు స్పృహ తప్పారు.

ఎనభై సెకండ్లలో ఎవరి మూర్ఛ వాళ్ళు తెలుసుకొన్నవాళ్ళే అయి, పేరమ్మను ప్రపంచ సుందరిగా డిక్లేర్ చేసేశారు. బయో డేటా చదివేసి, ఇండియా ఆరిజన్ వున్న ప్రపంచ సుందరుల్లో ఈమె ఏడోదని, తెలుగు ఆరిజన్‌లో ప్రథమురాలని ఎనౌన్సు మెంట్ చేసేసి నెత్తిమీద వైట్ కారట్ గోల్డు కిరీటం పేట్టేశారు! ఈగమ్మ వుద్రేకాన్ని ఆపుకోలేక ఎగిరి స్టేజీ మీదకు దూకి మైకు లాక్కుని ఎనౌన్సు చేసింది. ఏమి ఎనౌన్స్ చేసిందంటారా? అది ఆమెనే అడుగుదాం. ఆ కథేంటో? ముఖతా చెప్తేనే రిలయబిలిటీ ఎక్కువుంటుంది కదా!

"సెక్యూరిటీ వాళ్ళను తప్పించుకొని ప్రోటకాల్ గ్రీటకాల్ జాంతానై అని చెప్పేసి ఏలిజిబత్ టేలర్ నుంచి మైక్ లాగేసుకొని ఎనౌన్స్ చేసేసినా! పేరమ్మను హీరోయిన్‌గా పెట్టి ఫోక్‌లోర్ సినిమా 'సర్పకన్య' హాలీవుడ్‌లోనే అరవై ఆరు భాషల్లో యూ. యూ.సీ. కార్పోరేషన్ పేరున తీస్తున్నామని ఎనౌన్సు చేయగానే పిన్ డ్రాప్ సైలంటయి పోయారు ఆడియన్సు! నౌ ఆర్ నెవర్ అమెరికావోళ్ని ఇట్టాటి సమయం చూసుకొనే కొట్టేసేయాలని, "మై డియర్ యాంకిస్! సారీ టు సే - ఐ స్పీక్ నో లాంగ్వేజీ! అంటే నేను మాతృభాషలో తప్ప మాట్లాడని ఒట్టేసుకున్నా! మీలో తెలుగు తెలిసిన వాళ్ళు ఎవరన్నా ఉంటే స్టేజి మీద కొచ్చి నా ఉపన్యాసాన్ని అనువదించవచ్చు!" అన్నానో లేదో రెప్పపాటుతో ఇద్దరు స్టేజీ మీద కొచ్చారు - ఒక్కొక్కళ్ళూ నలుగురు నలుగురిని వేంటేసుకొని!

"ఒక్కళ్ళు చాలు గదా? నేను ఎక్కువ సేపు మాట్లాడను" అన్నా ముందుగా వచ్చిన ఆ యిద్దర్ని ఉద్దేశించి.

"నేను తానా ప్రతినిధిని! ఆయనేమో అటా ప్రతినిధి!" - బట్టతల రుద్దుకుంటూ తానా ఆయన అన్నాడు.

"సరే అంతవరకు బాగానే వుంది! మళ్ళీ మీ వెనక నలుగురు నలుగురెందుకూ?"

"నువ్వే భాషలో మాట్లాడతావూ?" - కళ్ళజోడు సర్దుకుంటూ ఆటా ఆయన అన్నాడు.

"ఐ స్పీక్ ఓన్లీ తెలుగూ!"

"వుయ్ నో యిట్! నువ్వే తెలుగులో మాట్లాడతావ్?" - మళ్ళీ రెట్టించాడు ఆటా ప్రతినిధి!

"ఓన్లీ తెలుగు అని చెప్పాను గదా?"

"దేర్ ఆర్ సోమెనీ తెలుగూస్! తెలంగాణా తెలుగు, ఆంధ్రా తెలుగు, రాయలసీమ తెలుగు, శ్రీకాకుళం తెలుగు - మద్రాసు తెలుగ్గూడా వుంది! మరి నువ్వే తెలుగులో మాట్లాడతావ్?" - మూలాలు వెతుక్కున్నట్టున్నాడు మహానుభావుడు!

"అయితే నేను కోస్తాంధ్ర తెలుగులోనే మాట్లాడుతా!"

"ఉత్తరాంధ్ర యాసా? తూగో యాసా? పగో యాసా? కృష్ణా గుంటూరు మాండలిక యాసా? నెల్లూరు నెరజాణ యాసా?"

తానా ఆయన అందుకొని, "అందుకే ఇంతమందిమి ప్రాంతీయ మాండలికాల ప్రతినిధులం వచ్చాం!" అన్నాడు.

"తూగో పగో యాస" అన్నాను.

"అదేమి యాస?"

"తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి భాష!"

"గోదావరి యాస అనొచ్చుగా?"

"దానికీ దీనికి కొంత డిఫరెన్సుంది! తూ.గో వాళ్ళ యాసపై విశాఖపట్నం ఇన్‌ఫ్లుయన్స్ వుంటుంది. పశ్చిమ గోదావరి వాళ్ళ యాసలో కృష్ణా వాళ్ళ ప్రభావం ఉంటుంది!"

"అట్లాంటి సంకర యాస మేమొప్పుకోం"

"అయితే వినండి! నాది సింగరాయకొండ! ప్రకాశం డిస్ట్రిక్ట్! గుంటూరు జిల్లా, నెల్లూరు జిల్లా, కర్నూలు జిల్లాల నుండి కొన్ని తాలూకాలు కలిసి ప్రకాశం జిల్లా ఏర్పడింది. మా ఒంగోలు భాష మాట్లాడుతా? ఇష్టమేనా?"

"నో! నో! మేమొప్పుకోం! మీది మల్టిపుల్ యాస!" - ఆటా వాళ్ళూ, తానా వాళ్ళూ యునైటెడ్‌గా అబ్జక్షన్ లేవదీశారు!

"అలా అయితే అమెరికనైజడ్ టెలుగూ - ? ఎనీ అబ్జక్షన్?"

"అసలొప్పుకోలేం! మా ఆత్మగౌరవం దెబ్బతింటుంది! ఇప్పు డిప్పుడే మూలాల వెతుకులాట ఉద్యమం బలపడుతోంది!" - ససేమిరా ఒప్పుకోమన్నారు.

సహనం నశించిపోయింది నాకు.

"అయితే వినండి! ఇంగ్లీషులోనే మాట్లాడతా?" - ఒట్టు తీసి గట్టున పెట్టి కుండ బద్దలు కొట్టేశాను.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# జ్యోతి పిల్లకోతి కిచకిచలు

**'జ్యోతి'** తొలినాటి సంచిల్లో వచ్చిన మల్లాదివారి 'కనకవీణె', 'రాగచంద్రిక', 'వనమాల' మొ॥ కథలు, ధనికొండ 'గళ్లరుమాలు', తిలక్ 'అతని కోరిక', 'దొంగ', రాచకొండ 'కలకంఠి', త్రిపుర 'భగవంతం కోసం', 'మనసు–మనుసు', కాళీపట్నపు 'ఇల్లు', మధురాంతకం 'కన్నెచెర', కొడవటిగంటి 'కురూపి', శ్రీసుభా '4వ మజిలీ', కళ్యాణసుందరీ జగన్నాథ్ 'సౌభాగ్యవతి', 'అగ్నిపుష్పం', యద్దనపూడి 'జ్యోతి', 'బహుమతి', అచ్యుతవల్లి 'నిదురలేవని దేవుడు', 'బాత్ ఏక్ రాత్‌కీ', 'షామియానా', సోమంచి 'ఎర్రటేపు', నంది 'మానసీ మానసం', భమిడిపాటి జగన్నాథరావు 'చేదునిజం', ముప్పాళ్ళ 'నవ్వింది జాబిల్లి', హితశ్రీ 'కాకిగూడు', ఆదివిష్ణు 'కలెక్టరూ క్షమించు', వివేకానంద మూర్తి 'నీలవేణి', 'చరిత్ర శిథిలం', అవసరాల 'ఆత్మ హత్య'లు, వై.రఘునాథరావు 'నాంచారమ్మ', శ్రీరంగం రాజేశ్వరరావు 'ఎర్రచీర', భానుమతి 'అత్తగారి కథలు', కరుణకుమార 'అర్ధ రూపాయి' (రచయిత ఆఖరి కథ) లాంటి కథలు తెలుగు కథావీధికి పచ్చని తోరణాలుగా భాసిల్లాయి.

వీటన్నింటినీ మించి 'బీనాదేవి' అనే అద్భుత రచయితను తెలుగు సాహితీలోకానికి పరిచయం చేసిన ఘనత 'జ్యోతి'దే! ఆయన – తర్వాతి కాలంలో నాకు బాగా సన్నిహితులైన తర్వాత – ఓసారి చెప్పారు – 'కొత్త పత్రిక కదా ఓ రెండు రాళ్లు వేసి చూద్దాం అని రెండు కథలు పంపేను. ముందు వెనుకలుగా ప్రచురించేరు' అని. దానర్థం వారు వ్రాసిన మొదటి కథ 'రిబ్బను ముక్క' అనీ, రెండోది 'రాధమ్మ పెళ్ళి ఆగిపోయింది' అనీనూ! అప్పుడన్నాను – 'రెండు చేతుల్తో ఒడిసి పట్టుకోవడంలో కుడి ఎడమై అలా కంపోజింగ్‌కి ఇచ్చిఉంటా'రని.

గొప్ప సంపాదకులెప్పుడూ మంచి కథలు ఒదులుకోరు అన్నది నీతి! ఇదెప్పుడూ నాకు గుర్తొస్తూంటుంది.

ఆ కథల గురించి 'తొలిమాట'ల(ఫిబ్రవరి, మార్చి–1965)లో సంపాదకుల ప్రస్తావన ప్రత్యేకం! మరీ ముఖ్యంగా 'రాధమ్మ పెళ్ళి ఆగిపోయింది' కథ గురించి తర్వాతి సంచికలో రాచకొండ విశ్వనాథశాస్త్రిగారు రాసిన ఉత్తరం మరీ ప్రత్యేకం! శాస్త్రిగారు ఒక కథ గురించి అలా పత్రికకి రాయడం అదే మొదటిసారీ – ఆఖరుసారీ కూడా ననుకుంటాను.

ఈ సందర్భంగా బీనాదేవిగారి తొలి రెండు కథలూ ప్రచురించాలనిపించిందిగానీ, వారి సంపూర్ణ రచనల సమాహారాన్ని 'మనసు ఫౌండేషన్' వారు అతిత్వరలో ప్రచురిస్తున్న కారణంగా ఆ పని చేయబుద్ధికాలేదు.

(మరికొన్ని కిచకిచలు వచ్చే సంచికలో)


## తొలిమాట

ఈ సంచికతో "జ్యోతి" రెండేళ్ళు పూర్తిచేసి మూడోయేట అడుగుపెట్టింది. దేశంలో పత్రికా ప్రచురణ ఈనాడెదురుకుంటున్న ఇబ్బందుల దృష్ట్యా ఇది మేము ఎంతైనా సంతోషపడవలసిన విశేషం.

గడచిన రెండేళ్ళలో "జ్యోతి" గణించదగిన విజయాలే సాధించింది; పాఠకుల ఆసక్తిని ఆకర్షించిన కొన్ని కొత్తశీర్షికలను ప్రవేశపెట్టింది. ప్రారంభ సంచికనుంచి "జ్యోతి" ని జాగ్రత్తగా గమనిస్తున్న ఒక పాఠకుడు దాని జయాపజయాలను బేరీజు వేసి మాకు పంపించారు. ఆయన వ్యక్తిగతాభిప్రాయాలను "ఉత్తరాయణం" లో ప్రచురించాము.

ఈ సంచికలో బీనాదేవి రచించిన ఒక పెద్దకథను, చాలా పేజీలు ఆక్రమించినప్పటికి ఆ కథలోని సొగసునుబట్టి, ఒక్కసారే ప్రచురించాము. ఆ కథ మాకొక మాస్టర్‌పీస్‌లా అనిపించింది. మీరు కూడా మెచ్చగలరనే ఆశిస్తున్నాము. ఆ రచయిత్రిదే మరొక కథ "రిబ్బనుముక్క" వచ్చే సంచికలో వెలువడుతుంది.

# రాధమ్మ పెళ్ళి ఆగిపోయింది



బీనాదేవి

## తొలిమాట

మొన్నటి జనవరి 26 వ తేదీన ఢిల్లీనుంచి ఒక నినాదం వినబడింది. అది 'జైహింద్' అంటారు ఉత్తరాది వారు. కాదు, 'జై హిందీ' అని మాకు స్పష్టంగా వినబడిందంటారు దక్షిణాది వారు. దీంతో దక్షిణాదిలో హిందీ వ్యతిరేకత ఒక ఉద్యమంగా ప్రారంభమై ఉన్మాదంగా దిగింది; భూకంపంలా, తుపానులా దేశాన్ని ఒక వూపు వూపింది. (9 వ పేజీ)

ఈ సారి మాకు చేరిన ఉత్తరాలలో చాలా భాగం 'రాధమ్మ పెళ్ళి ఆగిపోయింది' బావుందని మెచ్చుకునేవే. బీనా దేవిగారిదే మరొక వజ్రపు తున్క 'రిబ్బనుముక్క' ఈ సంచికలో చదవండి. (43 వ పేజీ)

'జ్యోతి' పాఠకులను అమితంగా ఆకర్షిస్తున్న సీరియల్ 'సెక్రటరీ' కి తక్కువ పేజీలు కేటాయిస్తున్నామని పాఠకుల ఫిర్యాదు. మొత్తం సీరియల్ అంతా ఒక సంచికలోనే వేయ వలసిందని ఒకరిద్దరి సూచన. ఇది ఎలాగూ సాధ్యం కాదు గనుక వచ్చే సంచికనుంచి యింకా ఎక్కువ పేజీలు దానికి కేటాయించగలమని మనవి. ఆ లెక్కన జూన్ సంచికతో అది ముగియగలదని మా అంచనా.

వే. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్ 'జ్యోతి'.

# ఉత్తరాయణం

కన్యాశుల్కం చదివినా, మహా ప్రస్థానం చదివినా నాకో విధమైన సంతృప్తి కలుగుతుంది. బీనా దేవిగారి 'రాధమ్మ పెళ్ళి ఆగిపోయింది' అనే కథ అటువంటి సంతృప్తి నిస్తూంది. నావల్ల సెకండ్‌హాండ్‌గా కథ విన్న వాళ్ళు అసలు కథ చదవడానికి 'జ్యోతి' కోసం పరిగెడుతున్నారు. ఆ కథ అద్భుతంగా ఉంది. ఈ ప్రాంతాల్లో మంచి అలజడి కలిగించింది.

రాచకొండ విశ్వనాథశాస్త్రి,
విశాఖపట్టణం.

బీనా దేవిగారి 'రాధమ్మ పెళ్ళి ఆగిపోయింది' చాలాబాగుంది. మీ రన్నట్లు ఈకథ నాకూ నిజమైన 'మాస్టర్‌పీస్' లా కనబడుతున్నది. కొన్ని సాంఘిక, రాజకీయ వాస్తవిక విషయాలను చక్కగా చిత్రించారు. కొన్ని గొప్ప వాక్యాలు రాశారు. మచ్చుకు :

'ఇద్దరూ కాంగ్రెస్ వాళ్ళేఅయినా ఒకరి కొకరు ఎలక్షన్లలో సాయం చేసుకుంటూ స్నేహం వృద్ధి పరుచుకుంటూ వుండేవారు.'

'లింగన్న పంతులుకూడా తనకు రెండు తరాలనుండీ వస్తున్న అయి దేకరాల మాగాణీ, డైబెటీసూ ఎక్కడికీ పోకుండా కాపాడుకుంటూ గుట్టుగా కాలక్షేపం చేసే మనిషి.'

నిజంగా ఈకథవల్ల తెలుగు కథ శైలిలో ఇకముందు పెద్దమార్పురావడము అసంభవము కాదు. నాకు సాధ్యమైనంత వరకు ఇంగ్లీషులో (ముఖ్యమైన వాక్యాలు పై నుదహరించి నటువంటివి విడవకుండా) అనువదించి నా తమిళ స్నేహితులకు వినిపించి నప్పుడు, వాళ్ళు రచనాశైలి చాలాబాగుందని మెచ్చుకొన్నారు. కథలో ఏమీ కొత్తదనం లేకపోయినా కథసాగిన శైలి చాలా గొప్పగాఉందనిఅన్నారు. మరి 'రిబ్బనుముక్క' కొరకు ఎదురు చూస్తుంటాను.

రాజేందర్ పాంపాటి,
కోయంబత్తూరు.

'రాధమ్మ పెళ్ళి ఆగిపోయింది' కథాసంవిధానం, శైలి, భావం, భావానికి తగ్గ భాష ఒకదాని కొకటి అతుక్కున్నట్లుగా సరిపోయాయి. ఈనాటి సమాజంలో సుఖపడుతున్న అవకాశవాదుల్ని, స్వార్థపరుల్ని రచయిత్రి లింగన్నపంతులు పాత్రలో ఎంతో విపులంగా చిత్రీకరించారు. ప్రత్యేక బహుమతి ఇవ్వతగ్గ కథ. తమరన్నట్లు మాస్టర్ పీస్ గాదు, కాని మాస్టర్ ఆఫ్ మాస్టర్ పీసెస్.

రమేష్‌చంద్ర,
కలకత్తా.

'రాధమ్మ పెళ్ళి ఆగిపోయింది' నిజంగా ఒక మాస్టర్ పీస్: అత్యంత వాస్తవికంగావుండి ఆ కథ 'జ్యోతి' కే ఒక 'జ్యోతి' గా వెలిగింది. అంత చక్కని కథను వ్రాసినందుకు బీనా దేవిగారిని అభినందిస్తూ, దాని నొక రేడియో నాటికగా మార్చి ప్రసారం చేసేలా ప్రయత్నించమని ఎడిటర్ గారిని కోరుతున్నాను. అలా జరిగిన నాడే ఆ మాస్టర్‌పీస్‌కి తగిన గౌరవాన్ని జ్యోతి కలిగిస్తుందని నా ఉద్దేశం.

ఎస్. వి. జోగారావ్,
తెనాలి.

'రాధమ్మ పెళ్ళి ఆగిపోయింది' చాల బాగుంది. రాజకీయాలు మనిషిని ఎంత నీచస్థాయికి దిగజార్చుతాయో చక్కగా నిరూపించారు.

ప్రమీల, ఎడ్లపల్లి.

'మనసు-మనుసు' కథ చా...లా బావుంది. రచయిత్రి అభినందనీయులు నిజంగా! అదే సంచికలో బీనా దేవి రచించిన కథ 'రాధమ్మపెళ్ళి ఆగిపోయింది' అనే కథలో చివర కొంత మందికి అర్థంకానిపనులు పద్దువేశారు. ఆపద్దులో ఈ క్రింది వాక్యం కూడా చేర్చితే బావుంటుంది. 'కథ చదివిన వాళ్ళకి : ఒక లౌక్యుడి పాత్ర చిత్రించడానికి రచయిత్రి యింత శ్రమ ఎందుకు పడ్డారో ...—?'

కుమారి కొమ్మిరెడ్డి జానకి,
ఏలూరు.

'మనసు-మనుసు' అనే మంచి కథలో మనుష్యుల మన స్తత్వాల చిత్రీకరణ అమోఘంగా వుంది. ఈ కథ యీ నెల 'జ్యోతి' కే 'జ్యోతి' వంటిది. రచయిత్రి కె. త్రిపుర 'కళా నికి' నా హృదయపూర్వక అభినందనలు.

ప్రపం.శ్రీ, అనంతపురం.

ఈనెల జ్యోతి అట్టమీద ఫోటో చూడగానే నా హృదయం ఆనందంతో నిండింది. ఇంకలోపల 'ఫేస్ వాల్యూ' వ్యాసం చదివిన తరువాత నామనస్సు కొన్ని కోట్లుట న్నుల ఆనందంతో నిండింది. నాకు సావిత్రి గారి మీదగల అభిమానం మెండు. నిజంగా భగవంతుడు ఆమెకు అంత చక్కటి, ఆకర్షణీయ మయిన కళని యిచ్చినందుకు భగవంతుని సదా కొనియాడుతున్నాను.

రేణుక ఉండుర్తి, విశాఖపట్నం.

'జ్యోతి' వెల 75 పైసలు మాకు చాల తక్కువ అనిపిస్తున్నది. కారణం అంత ఆకర్షణీయముగా వున్నది. జనవరిసంచిక ముఖచిత్రం చూచి చాల ఆనందించాము. శిఖరాలు-సరిహద్దులు సీరియల్ చాల అద్భుతముగా నున్నది. ఈ సీరియల్ చదువు తున్నంతసేపు మమ్ములను మేమే మరచినాము. రచించిన శ్రీ నండూరి పార్థసారథిగారికి మా హృదయ పూర్వక వందనములు.

కుమారి యం. గౌరీదేవి,
కుమారి కౌసల్యాదేవి, చంద్రగిరి.

□□□

# మా డాడీ రాక్షసుడు

"మా డాడీ రాక్షసుడు" – అరచినట్లు చెప్పింది అర్చిత.

నిర్ఘాంతపోయాడు డాక్టర్ పవన్.

అర్చిత ముఖం అంతా కందగడ్డలా అయిపోయింది. ఆమె ముఖంలోని హావభావాలు పరిశీలిస్తూ మౌనంగా ఉండిపోయాడు.

ఆమె కనుబొమలు చిట్లించింది. ముఖం చీదరగా పెట్టింది. పెదవులు కదుపుతోంది. ఏమంటున్నదీ మాత్రం తెలియడంలేదు.

"మీ డాడీ ఎందుకు రాక్షసుడు?" – నెమ్మదిగా పెదవుల మీద నవ్వు తెచ్చుకుని, కాస్సేపయ్యాక అడిగాడు డాక్టర్ పవన్.

ఆమె సమాధానం చెప్పలేదు. చీదరగా ముఖం పెట్టి తల దించుకుని చేతివేళ్లు విరుచుకుంటూ కూర్చుంది.

"మీ డాడీ రాక్షసుడంటే.....ఎలా?" – ప్రశ్న మార్చి అనునయంగా అడిగాడు.

ఆమె తల పైకెత్తి డాక్టర్ ముఖంలోకి చూసింది. అతను చిరునవ్వు నవ్వుతూ మంచం మీద చెయ్యి ఆన్చి కుర్చీలో కూర్చున్నాడు.

ఆమె తలతిప్పుకుని రూము అంతా కలయచూస్తోంది తప్ప అతని ప్రశ్నకు సమాధానం చెప్పలేదు.

"ఇప్పుడేం చదువుకుంటున్నావ్?" – మామూలుగా అడిగాడు డాక్టర్.

"సిక్త్"

"ఏ కాన్వెంట్‌లో?"

చెప్పింది అర్చిత.

"పొద్దున ఎన్ని గంటలకు లేస్తావ్?"

"ఐదింటికి"

"లేచి?"

"టెన్నీస్ ప్రాక్టీస్....ఆరింటికి కాస్సేపు రిలాక్సయి గార్డెనింగ్...."

"తర్వాత?"

"ఏవుందీ...త్వరగా రెడీ అయి....కాన్వెంట్ బస్సొస్తుంది ఎనిమిదింటికి....ఎనిమిది కిలోమీటర్లు వెళ్లాలి....బస్సులో అందరూ నిద్రపోతాం. యు.కె.జి. నుండి అదే బస్సు, అదే నిద్ర...సాయంత్రం ఆరింటికి వస్తా. టిఫినయ్యాక కాంప్లానో, బోర్న్‌వీటానో తాగి అర గంట కూడా కూర్చోను....డాన్స్ క్లాసు కెళతాను....ఆమె ఓ దెయ్యం...."

"ఎవరు?"

"ఇంకెవరు? మా డాన్స్ టీచర్.....కళ్లు తిప్పు, మూతి తిప్పు... చేతులు అలాక్కాదు ఇలా...అంటూ చంపుకుతినేస్తుంది.... ఎనిమిదింటికి ఇంటికొస్తా...సోఫాలో కూర్చుంటానా....అలాగే నిద్దరొచ్చేస్తుంది. మా మమ్మీ లేపి కూర్చోపెట్టి అన్నం పెడుతుంది....తిన్నాక హోంవర్కు....తప్పదుగా...చేసి మంచం ఎక్కేసరికి మా డాడీ వచ్చేస్తాడు. మంచం మీద నా ప్రక్కన కూర్చొని జనరల్ నాలెడ్జ్ అంటూ చెప్పుకొస్తాడు...నాకు నిద్ర....వింటున్నావా అంటుంటాడు మధ్య మధ్యలో....రాక్షసుడు..."

చెప్పెయ్యడం అయిపోయినట్లు అర్చిత చికాగ్గా ముఖం పెట్టింది.

కొద్ది క్షణాలు నిశ్శబ్దంగా ఉండిపోయాడు డాక్టర్ పవన్.

చేతులకున్న గాజులు ముందుకీ వెనక్కీ జరుపుతూ కూర్చుంది అర్చిత.

"ఓకే బేబీ! హాయిగా పడుకో. నిన్నెవరూ లేపరు. నీకేవన్నా కావలసివస్తే సిస్టర్‌ని పిలు...ఓకే!" అని చెప్పి పవన్ కుర్చీలోంచి లేచాడు.

అర్చిత అలాగే వెల్లకిలా పడుకుండిపోయింది మంచం మీద.

నవ్వుకుంటూ డాక్టర్ పవన్ ఆమె రూములోంచి బయటకు వెళ్లిపోయాడు.

అర్చిత రూములోంచి డాక్టర్ బయటికి రాగానే వరండాలో ఉన్న అర్చిత తల్లిదండ్రులు ఆయన దగ్గర కొచ్చారు.

"డోంట్‌వర్రీ!....పాప పడుకుంది. మీరు నాతో రండి" అన్నాడు.

డాక్టర్ తన రూములోకి వెళ్ళి తన సీట్లో కూర్చొంటూ వాళ్ళని కూర్చోమన్నట్లు కుర్చీలు చూపించాడు.

"కండిషన్ ఏమిటి డాక్టర్?" – ఆదుర్దాగా అడిగాడు అర్చిత తండ్రి ప్రభాకరం.

"కంగారు పడాల్సిందేమీ లేదు" – చెప్పాడు డాక్టర్ పవన్.

ఆ మాటకు ప్రభాకరం దంపతులు ఊపిరిపీల్చుకున్నారు.

"అది సరే మిస్టర్ ప్రభాకర్! పాపకి మరీ అంత టైట్ షెడ్యూలు పెట్టేశారేంటి?" అనడిగాడు పవన్.

"టైట్ షెడ్యూలేం ఉంది డాక్టర్?...అందరూ చేస్తున్న పనే.... తనకి టెన్నీస్ ఇష్టం కదాని ప్రాక్టీసు చేయించాం. స్కేటింగ్ చాలా

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

సర్వజిత్